నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 17. 2025 | www.navatelangana.com

రిటైర్మెంట్ వయోపరిమితిని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలి

- పేదలకు విద్యను దూరం చేసే చర్యలు మానుకోవాలి.
- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం



నవతెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఉప ఉద్యోగుల రిటైర్మెంట్ వయో పరిమితిని పెంచాలని ఆలోచన తక్షణమే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ జిల్లా ఆఫీసు లీడర్స్ తరఫున డిమాండ్ చేస్తున్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ విద్య అనేది ఉపాదికోసం మాత్రమే కాదని మానవ సర్వతోముఖాభివృద్ధికి విద్య యొక్క విశిష్టను సమాజం గుర్తించాలని, అందుకు ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా ఉచితంగా విద్యనందించాలని డిమాండ్ చేశారు.నూతన విద్యావిధానం అమలు జరిగితే చదువు మధ్యలో మానేసేవారికి వృతివిద్య పేరుతో విద్యను దూరం చేసే విధానాలు,ఉన్నత విద్యను నిమ్న జాతులకు దూరం చేసే విధానాలను మేధావులు,విద్యావేత్తలు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కోరారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాలు సమాజానికి చేటని వీటిని నిలువరించకపోతే సమాజంలో అస మానతలు, మూఢనమ్మకాలు ప్రెచ్చరిల్లుతాయని అభిప్రాయపడ్డారు.ప్రజలకు రాజ్యాంగ బద్దంగా నాణ్యమైన విద్యను అందించాలని అందుకోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రిటైర్మెంట్ వయోపరిమితిని ఇప్పటికే 58 నుండి 61 సంవత్సరాలకు పెంచిందని,నిరుద్యోగులు, ఉద్యోగుల జీవన ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్, టిఎస్‌జిఎల్ఐ,సరెండర్ తదితర ఉపాధ్యాయుల డబ్బులు విడుదల చేయాలన్నారు. జిల్లాలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలన్నారు. డీఈఓ దగ్గర పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి,ఆర్.నర్సిములు జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్,కిష్టానాయక్,వెంకటయ్య,సుదర్శన్, ఖాదరయ్య,జయంతి,అర్చన జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్ తదితరులు పాల్గొన్నారు..

అయోమయంలో గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులు

- బ్యాంకులో తాగడానికి నీళ్లు లేవు.
- చూడడానికి కుర్చీలు లేవు.
- ఫ్లైఓవర్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు.



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ హైవే రోడ్ పక్కన ఉన్న ఆంధ్ర ప్రశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నేడు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారింది. ప్రస్తుతం ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో బ్యాంకు వచ్చే ఖాతాదారుల వెహికల్ ఆపి బ్యాంకు దగ్గర నిలపడే పరిస్థితి ఉండడం లేదు. దానికి తోడు బ్యాంకు పేరు మార్పు కావడంతో అవసరాల నిమిత్తం ప్రతి రోజు బ్యాంక్ కు రావలసి వస్తున్నది. డబ్బులు తీసుకొనే పరిస్థితి లేదు. చెక్ బుక్కులు ఉన్న అకౌంట్ లకు మీ అడ్రస్ కు వస్తాయని అంటున్నారు. చాల మందికి ఇప్పటి వరకు రాలేదు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చేసుకుందామంటే కొత్త ఏటీఎం కార్డు లు తీసుకోవాలని బ్యాంకు అధికారులు అంటున్నారు. మొదట కార్డులు లేవని అన్నారు. ఇప్పుడు కార్డులు వచ్చాక రోజుల తరబడి బ్యాంకు చుట్టు తిరగవలసి వస్తుంది. కార్డ్ లు వచ్చిన వారికి సెల్ ఫోన్ లో యాక్టివేట్ కాక పోవడంతో ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుంది. బ్యాంక్ ఆవరణలో ఎప్పుడు చూసినా జనాలే. అక్కడ గంటల తరబడి నిలపడితే కూడా సర్వీస్ ఇచ్చే పరిస్థితి సిబ్బందికి లేదు. అక్కడకు వచ్చిన ఖాతాదారులపై బ్యాంక్ వారు విసుకుంచుకుంటున్నారు. సిబ్బందికి వచ్చే ఫోన్ కాల్స్ ఉన్న ఇంట్రెస్ట్ ఖాతాదారులపై ఉండడం లేదు. చిన్న పిల్లలున్న తల్లులని, వయో వృద్దులని, మాజి ప్రజా ప్రతినిధులను, వికలాంగులను కూడా పట్టించు కోకుండా నిర్లక్ష్య ధోరణి లో కనికరం లేకుండా మాట్లాడుతున్నారు. వరుసగా సెలవులు రావడంతో ఖాతా దారులు ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకలు : తహసీల్దార్



నవతెలంగాణ -హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ట త్మాకంగా ప్రారంభించే ఇందిరమ్మ రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందని తహసీల్దార్ కృష్ణ్యానాయక్ అన్నారు గురువారం ఇబ్రహీ ంబాద్ గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు. అర్హులైనా లబ్ది దారుల పేర్లను చదివి వినిపించారు. పట్టా భూమి లో ఇండ్లు నిర్మాణాలు చేపడితే రైతు భరోసా రాదన్నారు. వాటిని గుర్తించి చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుదర్శన్ ,ఏఈఓ తఫిక్, ఏఈఓ, శిరీష తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రాధ, సీనియర్ అసిస్టెంట్ కుమార్, గ్రామస్తులు శ్రీనివాసులు, బెస్త యాదయ్య మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, స్వరూపరెడ్డి ,వల్లూరి అంజిలయ్య, జోగు వాసు కిష్టయ్య, సుదర్శన్ రెడ్డి కురుమూర్తి గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలుగు పథకాలను అమలుకు పకడ్బందీగా పరిశీలన

నవతెలంగాణ -నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డుల జారీ అనే నాలుగు పథకాలను అమలు చేసేందుకు పకడ్బందీగా అమలు చేయాలని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. నాలుగు రోజుల పాటు అన్ని గ్రామా ల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలకు సంబంధించిన ప్రత్యేక కమిటీ ల అధికారులు లబ్ధిదారుల దరఖా స్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు కొల్లూరు,బట్టోనిపల్లి తాండా, ఎంపీడీవో జయరాం నాయక్ ఇప్పటూర్ కూచూర్,ఎంపీఓ బద్రు నాయక్ చాకల్ పల్లి కిష్టం పల్లి, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి యన్మంగండ్ల, హజిలాపూర్ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ కొత్తపల్లి కొత్తపల్లి తాండా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ లింగం పల్లి కోల్లగుట్ట తాండా ఏపీఓ జ్యోతి రేకుల చౌడాపూర్,ఊరంచు తాండా పంచాయతీలలో మొదటి రోజు విజయవంతం చేశామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ సభలో పాల్గొని క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి.ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల పాల్గొన్నారు.



పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో గోడలా పనిచేయాలి : తహసీల్దార్

నవ తెలంగాణ- నవాబ్‌పేట



పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థ లో నాలుగవ గోడలా పనిచేయాలి అని,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి అని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు.గురువారం మండల కేంద్రములోని తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర 2025 కాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పత్రికలు పనిచేస్తాయని పత్రికలు లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగే అవకాశం ఉంది అని,ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంలా నిరంతరం పనిచేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అమీరుద్దీన్ జూనియర్ అసిస్టెంట్ బాల్ రాజు కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి నారాయణ బుచ్చన్న రాకేష్ షాహిన్ కరుణాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాకు దిక్కెవరు..?

- ప్రాణాలు ఫణం పెట్టయినా... సాగు భూములు కాపాడుకుంటాం
- రాజుల చేతిలో గిరిజనుల భూములు
- 150 ఏళ్ల నుంచి అందని పట్టాలు
- సాగు భూముల నుంచి తరలించేందుకు కుట్ర

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి







వనపర్తి జిల్లా ఖిలాఘనపూర్ మండలం మామిడిమాడ గ్రామ శివారులో ముందరి తాండ, వెంకితాండ, మేడిచింతతాండ, కర్నెతాండ, ఆముదంతాండ, చిన్నపేరుతండా గిరిజనులు 150 కుటుంభాలకు 500 ఎకరాల సాగు భూమి ఉంది. బ్రీటీష్ కాలం నాటి నుండే నైజాం రాజుల ఏలుబడిలోనూ... వీరు ఈ భూములను సాగు చేసుకుంటున్నారు. నైజాం కాలం నుండి నేటి వరకు ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు కోరుతున్నారు. ఎవరూ చూడని ఎవరికీ కనబడి రాజమౌన్ బహదూర్, రాజ శ్యామ్ కరమ్ బహదూర్ పేర్ల మీద ఈ భూములు రికార్డు అయ్యి ఉన్నాయి.ఈ భూములపైకి పట్టాదారులు ఏనాడు రాలేదు.ఏడాది కాలంగా ఈ భూములను కబ్జా చేసుకోవడానికి సీనిమా హీరోలు, పలు రియల్ ఏస్టేట్ దందా చేసేవారు వచ్చి భూములను చూసి వెల్తున్నారు.కేత్రావత్ చత్రూనాయక్ తండ్రి రూప్‌సింగ్ ఇతనికి ఇద్దరు కొడుకులు. ఇతను 150 ఏళ్లుగా 6ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. వీరి ఈ భూమి తప్ప ఇతర సాగు భూమి లేదు. వడ్త్యావత్ బాలు తండ్రి బుచ్యా ఇతనిది కర్నె తండా ఇతనికి ఇద్దరు కుమారులున్నారు. ఇతను ఆరు ఎకరాలు సాగు చేసుకుంటున్నాడు.కేతావత్ గోవింద్‌నాయక్ తండ్రి మంజ్యానాయక్ ఇద్దరు కుమారులు ఐదు ఎకరాలు కె దాసు తండ్రి దంజ్యా వెనకి తండా ఇతినికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇతను 8 ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. గోపాల్ తండ్రి చంద్యా ముందరి తండా వీరు ఆరు ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. రిత్యా తండ్రి మంజ్యా వెంకితండా ఇతను నాలుగు ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. మూడావత్ శ్రీను తండ్రి జాను కర్నెతండా ఇతను 10 ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. ఇలా 150 కుటుంభాలు ఈ భూమి మీదనే ఆధార పడి జీవనం సాగిస్తున్నారు.ఈ భూముల తప్ప ఇతర ఏ ఆస్తులు వీరికి లేవు. ఈ భూముల్లో గిరిజనులు అప్పులు చేసి కొంతమంది రైతులు డైరీ, కోళ్లఫారాలను సైతం నిర్మాణం చేసుకున్నారు.బోరు బావులు తవ్వుకున్నారు. విద్యుత్ లైన్లు గుంజుకున్నారు. ఇన్ని చేసుకున్న భూములను ఇప్పుడు గిరిజనులకు లేకుండా చేసే యత్నం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అందని సహాయం : వందల ఏళ్ల నుండి భూములను చదును చేసి సాగు చేసుకుటున్న గిరిజనుకు ఎటువంటి ఆర్థిక సహకారం అందడం లేదు. చనిపోతే ఇచ్చే ఇన్సూరెన్సు, రైతు బరోసా పంట రుణాలు, నష్టపరిహారం ఏవీ రావడం లేదు. కొల్లాపూర్ మండలం అసద్‌పూర్ గ్రామ సమీపంలో నల్లమల అటవీ సమీపంలో 2000 ఎకరాల సాగు భూమి ఉంది.ఈ భూములను చెంచులు, గిరిజనులు వెనకబడి వర్గాలకు చెందిన వారు గత 70 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్నారు. అయితే ఇటీవల రాజు లక్ష్మణ్‌రావు ఆయన పేర ఉన్న భూములను ఎన్‌ఆర్‌ఐలకు అమ్మాలని చూశాడు. దీంతో సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఆందోళన చేపట్టాయి.తాత్కాలికంగా రాజు వెనక్కి తగ్గినా.. ప్రభుత్వంలో ఉన్న అధికారులతో ఆయనకు ఉన్న సంబంధాలతో తిరిగి భూములను స్వాదీనం చేసేందుకు యత్నీస్తారని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ భూములు దేవాదయ భూములు అన్యాక్రాంతం అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 2242 ఎకరాలలో 311 ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వనపర్తి జిల్లాలో 3988 ఎకరాలకు గాను 19 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 4883 ఎకరాలకు 1200 ఎకరాలు, గద్వాలలో 2873 ఎకరాలకు 134 ఎకరాలు నారాయణపేట జిల్లాలో 1483 ఎకరాలకు 111 ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. ఒక వైపు ప్రభుత్వ దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతుంటే మరోవైపు గిరిజనులు సాగు చేసుకునే భూములను అక్రమించే వారిపై చర్యలు తీసుకోకపోవడం దారుణం.

పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

మామిడిమాడ తండా వాసులది న్యాయమైన డిమాండ్ అని చెప్పక తప్పదు. వారు వంద ఏళ్లకు పైబడి రాజ వారి భూముల్లో ఉన్నారు. ఈ మధ్య రాజ వారి వంశ స్తులు ఈ భూముల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సమస్య పరిష్కారం కోసం నేను కృషి చేస్తాను.

సుగుణ, ఎంఆర్‌ఓ ఖిల్లా ఘనపూర్ మండలం వనపర్తి

గుట్టలు చదను చేశాం.గుంతలు పూడ్చి వేశాం. కంపచెట్ల పొదలను నరికి సాగుకు యోగ్యంగా మార్చుకున్నాం.మాతాతముత్తాతల నుంచి ఇవే భూములు మాకు జీవనాధారం. నైజాం కాలం నుంచి నేటి వరకూ మేము సాగు చేసుకుంటున్నాం. భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాం.మా భూములను ఎవరికీ కనబడని ఆచూకి లేని రాజుల పేరు మీద రాసి మమ్ములను పరాయి వారిని చేశారు.మీకు భూమి పై హక్కులు లేవని ప్రభుత్వం నుండి ఏ సహాయం రావడం లేదు. ఇటీవల మమ్ములను భూముల నుండి వెళ్లగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రాణాలు ఫణం పెట్టయినా.. మా జీవనాధారం అయిన సాగు భూములను కాపాడుకుంటామని వనపర్తి జిల్లా మామిడిమాడ శివారులో ఉండే కర్నె, వెనకి తండ, ముందు తండా వాసులు హెచ్చరిస్తున్నారు.గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు.

ప్రాణాలు పోయినా భూములు వదులుకోం

జీవనాధారమైన సాగు భూముల జోలికి ఎవరు వచ్చినా ఊరుకోం. కొండలు, గుట్టలు చదును చేసి సాగు భూములుగా మార్చుకున్నాం. ఇప్పుడు రాజు వంశస్తులు వచ్చి భూములను కాజేయాలని చూస్తే... ఊరుకోం. భూములను వదలం.

సుక్రూనాయక్,
భూపోరాట సాధన కమిటి కన్వీనర్ మామిడిమాడ

గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి



గిరిజనుల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. దళారులు కొందరు గిరిజనులకు భూములు చెంద కుండా పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే గిరిజనులమంతా ఉద్యమం చేపడతాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి.

మేకల ఆంజనేయులు,
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, వనపర్తి .

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలి


- రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త
- రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం, గ్రామ సభలు నిర్వహించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ దామోదర రాజనర్సింహ.





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి,, బదావత్ సంతోష్, ఆదర్శ్ సురభి,బి.ఎం. సంతోష్, ఆయా జిల్లాల ఆదనపు కలెక్టర్లు, సంబం ధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. పథకాల అమలు లో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇంది రమ్మ కమిటీలను భాస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార లోపం, సమన్వ యం లోపం ఉండ కూడ దన్నారు. అధికా రులు, ప్రజా ప్రతి నిధులు సమ న్వయంతో పథకాలను అమలు చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని తెలి పారు. ఉమ్మడి జిల్లాలో జరిగే గ్రామ సభల్లో తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా రెండు, మూడు గ్రామాలలో పాల్గొం టామని ఆయన తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమ సమాచారం నియోజక వర్గాల వారిగా ఎమ్మెల్యే లకు సమాచారం ఇవ్వాల న్నారు. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారికి పథకాల వర్తింపు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నాలుగైదు గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందన్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయిలో సమ స్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గ్రామాల వారిగా ఎంత మంది లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో గణంకాల తో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు ఇస్తే ఆయా గ్రామాల్లో వాళ్ళు పర్యటించిన సమయంలో ఆయా గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధులు ప్రభుత్వం ఎన్ని కేటాయించింది అని ప్రజలకు చెప్పే ఆస్కారం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు లోపాలు లేకుండా పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారులబ్దిదారుల ఎంపిక కు క్షేత్ర పరిశీలన,గ్రామ సభలు .నిర్వహణ అధికారులు ,ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.వ్యవసాయ యోగ్యం కానీ భూములను పంచాయతీ కార్యద ర్శులు క్షేత్రస్థాయిలో నిశితంగా సర్వే చేయాలని సూచించారు. గూగుల్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేస్తు న్నారా లేదా అని మంత్రి ప్రశ్నించారు. నిబంధ నలకు విరుద్ధంగా ఏమి చేయ వద్దని తెలిపారు. కొత్త పథకాల అమలు లో ఆధునిక సాంకేతిక తనువినియోగించుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలోని ఓ గ్రామంలో రేషన్ కార్డుల దరకాస్తులలో వ్యత్యాసం వచ్చిందని మంత్రి ఉదహరిస్తూ చెప్పారు. నాలుగు పథకాలలో ఎక్కడా కూడా ల్యాప్స్ లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సభలు పెట్టేముందు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఒక రోజు ముందే టామ్ టామ్ వేయించి గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీలను, గ్రామైక్య మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు ఆత్మీయ భరోసా ఒక గొప్ప పథకం అని తెలిపారు. ఆ పథకం వర్తించని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి పనికి వెళ్లాలని సూచించి, మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించా లన్నారు. ఈ పథకం గురించి ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాగే సొంత స్థలం లేని వారికి మలి దఫా లో ఇళ్ళు వస్తాయని జాగా లేని నిరుపేదలకు సర్ది చెప్పాలన్నారు. కొత్త పథకాల అమలులో అర్హుల ఎంపిక సమర్థవంతంగా జర గాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారికి కూడా ప్రభుత్వ పథకాల వర్తింపులో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిగిన చోటే స్క్రూటినీ కూడా అక్కడే చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ఇండ్లు ఉన్నవారిని అర్హుల జాబితా నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ఉన్న పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వం తో చర్చించి జూరాలకు 5 టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. జర్నలిస్టులు కూడా ఇందిరమ్మ ఇండ్లను అడుగుతు న్నారని ఒకసారి పరిశీలించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచు కుళ్ళ రాజేష్ రెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో టెక్నికల్, ప్రాక్టికల్ సమస్యలు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థాయిలో ఫిల్టర్ చేసిన జాబితాను గ్రామ సభలో పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. ఎస్సి నియోజకవర్గంలో ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రులను కోరారు.



యువకులు చదువు, క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ నవాబ్ పేట

క్రీడల వల్ల యువకులలో ఐక్యతను చాటుతాయని మైనారిటీ రాష్ట్ర నాయకులు షబ్బీర్ అలీ డీసీసీ జనరల్ సెక్రెటరీ బంగ్లా రవి చిన్నయ్య గోపాల్ యాదవ్ అన్నారు.గురువారం చౌడూర్ గ్రామ యువత ,గ్రామ పెద్దల ఆద్వర్యంలో ఏర్పాటు క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన,ఓడిన రెండు జట్లకు గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని,నేటితరం యువకులు,బాల బాలికలు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడారంగంలో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని,అందుకు గ్రామస్తుల సహకారం కూడా ఉంటుందని అన్నారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ- బాలానగర్

విద్యుత్ శాఖతో ఇల్లు దగ్ధమైన సంఘటన ఓ గిరిజన తండాలో చోటుచేసుకుంది బాలా నగర్ మండల పరిధిలోని ఈదమ్మ గడ్డ తండా చోటు చేసుకుంది నేనావత్ లావిడియా గురువారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా ఇల్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ మేరకు విద్యుత్ ఏఈకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు సమాచారాన్ని మాజీ సర్పంచ్ లచ్చురాం తెలిపారు.

ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మారుతున్న కాలంలో మారని విలువల కోసం తపించిన వ్యక్తి సూదిని జైపాల్ రెడ్డి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి గారి 83 వ జయంతి సందర్భంగా గురువారం ధర్మాపూర్ జే పి ఎన్ సి ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించారు . వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైపాల్ రెడ్డి దేశంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గానే కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలకపాత్ర పోషించిన మహబూబ్ నగర్ మట్టి బిడ్డ అని ఆయన చెప్పారు. మచ్చులేని వ్యక్తిత్వం అద్భుతమైన వాగ్ధాటి , ఎవరితోనైనా కలిసిపోయే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఈ కాలంలో మన మధ్యలో ఉండడం మన అదృష్టం అన్నారు. అనేక అభివృద్ధి పనులు చేసినప్పటికీ, గొప్పగా చెప్పుకోకపోవడం వారి సుగుణాలని , వారు చేసిన గొప్ప పనులకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వారు చేసిన కృషిని ఎప్పటికీ మర్చిపోరాదని, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ జైపాల్ రెడ్డిని గుర్తించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అనేక పర్యాయాలు దేశం ఎదుర్కొం టున్న సమస్యలపైన అభ్యంతరకరమైన భాష లేకుండా సున్నితంగా చెప్పడం జైపాల్ రెడ్డి గారికే చెల్లిందని, కేంద్ర ప్రభుత్వం లో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గా, పెట్రోలియం శాఖ మంత్రి గా, పనిచేసినా ఎక్కడా అవినీతికి తావులేకుండా స్వచ్ఛమైన రాజకీయ నాయకుడిగా జైపాల్ రెడ్డి గారు జీవించారని అన్నారు. రానున్న విద్యా సంవత్సరం లో వారి జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ఉండే విధంగా ఎస్సీఈఆర్టీ కి లేఖ వ్రాస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారం 2025 ను దుప్పల్లి శ్రీరాములు కు, వరకవుల నరహరి రాజు కు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేపీయన్సీ చైర్మన్ కే ఎస్ రవి కుమార్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, కె యాదవ రెడ్డి ఎక్స్ ఎమ్మెల్సీ, వి.మనోహర్ రెడ్డి, కేవిఎస్ఆర్ , బలగం ఫేం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్, ఇమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అప్షన్లలో..

ఎడిట్ ఆప్షన్ ఇవ్వండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వం చేపడుతున్న చేపట్టబోయే పథకాలలో ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులలో తప్పకుండా ఉంటే సరిచేసుకునేందుకు ఆప్షన్లో ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు లను అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలపై సమన్వయ సమావేశం లో పాల్గొన్నా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో అధికారులతో సమీక్ష జిల్లా ఇన్‌చార్జీ మంత్రి దామోదర రాజన ర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావులు గురువారం స్థానిక ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వాటి అమలు తీరుపై వారు అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులలో చిన్న చిన్న పొరపాటులు ఉన్నాయని వాటిని సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, అప్పట్లో దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట..

క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలో నూతన స్టేడియాలను నిర్మిస్తూ... క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గత 5రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీల విజేతలకు గురువారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహి స్తుందని, క్రీడలతో దేహదారుఢ్యం లభించడమే గాక అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందవచ్చునని అన్నారు. ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. గ్రామంలో గత 5 రోజులుగా క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు రాజశేఖర్ ఉదయ్ సతీష్ ధర్మేందర్లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి , గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి సి.వెంకటయ్య పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్లా తిరుపతి రెడ్డి, రవి, గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన..

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్టురు గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధులనుంచి రూ. 7లక్షలు ఖర్చు చేసి అండర్‌డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామ, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య , మనిగిళ్ల తిరుపతిరెడ్డి , గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి, టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, పెద్దమందడి తహసీల్దార్, పంచాయతీరాజ్‌ఏఈ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరాస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామ శివారులోని కొములగట్టు వెంకటేశ్వర స్వామికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ కనుమ మరుసటి రోజున కొములగట్టు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆయన ఆలయన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్, సుభాష్‌గౌడ్, బాల్ రాజ్, ఆంజనే యులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై యువత దృష్టి సారించాలి..

నేటి యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారిం చాలని దాంతో యువత భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారిపై గ్రామ యువకులు బాలకృష్ణ, నవీన్ ఏర్పాటు చేసుకున్న హెల్త్ మార్ట్, బైక్ పాయింట్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల వేటలో భవిష్యత్‌ను పాడు చేసుకోకుండా ఉద్యోగ ప్రయత్నాలతో పాటే స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. వ్యాపార సముదా యాలను ఏర్పాటు చేసుకున్న ఇద్దరి యువకులను ఆయన అభిన oదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాల చంద్ర య్య, రమేష్, మాజీ ఎంపీటీసీ సి. వెంకటయ్య, గట్టు యాదవ్ వెంక టేశ్వర్ రెడ్డి టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి..శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండలం సల్కెలా పురం గ్రామంలో గురువారం వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా గ్రామంలోని యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక మంలో కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి ,మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, వెంకట్రావు ,రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య గ్రామ అధ్యక్షుల దుర్గయ్య, రవీందర్ రెడ్డి ,బాలరాజు యాదవ్, భద్యా నాయక్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత స్థిరపడేలా ప్రోత్సహించాలి

- మాజీ సర్పంచ్ వాకిట సత్యం

నవతెలంగాణ - మదనాపురం

యువత స్థిరపడేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాకిట సత్యం అన్నారు. మండలంలోని అజ్జకొల్లు గ్రామం లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ముగ్గురు యువకు లను,వారి తల్లిదండ్రులను గ్రామ నాయకులతో కలిసి సత్కరించి అభినం దించారు. గ్రామానికి చెందిన జయచందర్,గుగ్గిళ్ల వెంకటన్న, నాగరాజు కుమా రులు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించి తమ తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు వారిని అభినదించినట్లు వాకిట సత్యం వెల్లడించారు.ప్రతి ఒక్కరూ ఉత్తమంగా చదివి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.కార్యక్రమంలో నాయకులు డీలర్ నరసి ంహులు, రాములు గౌడ్,పరశురాం రెడ్డి, నిమ్మకాయల కృష్ణయ్య బ్రహ్మయ్య చారి, బాలకృష్ణారెడ్డి, యాదయ్య చారి,గుగ్గిల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భరతనాట్యంలో దేదీప్య అద్భుత ప్రదర్శన

నవ తెలంగాణ - వీపనగండ్ల



భాగ్యనగరంలోని బంజారా హిల్స్ పూరి జగన్నాథ్ ఆలయంలో కళింగ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో వీపనగండ్ల గ్రామానికి చెందిన బాలిక దేదీప్య ఇతర బాలికలు నేహా గురువు ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళింగ కల్చరల్ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచం ఆధునిక సంగీతానికి అలవాటు పడుతున్న నేటి సమాజంలో శాస్త్రీయ కళల భరతనాట్యం, కూచిపూడి విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారని అభినందించారు. గురువును నేహాను ట్రస్ట్ చైర్మన్, సభ్యులు శాలువాతో సత్కరించారు.

మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మదనాపురం



ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన బారతయ్యకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ కోసం సీఎం సహయ నిధి నుంచి వచ్చిన రూ.4 లక్షల ఎల్‌ఓసీ కాపీని గురువారం మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, మండల నాయకులు మహదేవన్ గౌడ్, సాయిబాబ, దేవేందర్, రాజు, రామస్వామి , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. డీ.జబ్బార్,
- జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ -వనపర్తి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 25 నుంచి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. డీ.జబ్బార్, సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కోరారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్‌పోస్టర్స్‌ను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 25 నుంచి 28 వరకు జరగబోతున్నాయన్నారు. జనవరి 25న భారీ ప్రదర్శన- బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు తెలంగాణ నలుమూలల నుంచి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు ఇతర పేదలు మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సభాధ్యక్షులుగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అధ్యక్షత వహిస్తారన్నారు. ప్రధాన వక్తలు గా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు , సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య ,చెరుపల్లి సీతా రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య , సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. తెలంగాణ ప్రజలు 33 జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, వనపర్తి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా సీపీఐ(ఎం) వివిధ రంగాల ప్రజానీకం సమస్యలపై చేసిన ఉద్య మాలను, పోరాటాలను సమీక్షించుకొని ఈ మహా సభల్లో భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకోనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని తరగతుల ప్రజల సమస్యలపై తీర్మానాలు చేసి వాటి పరిష్కారానికి ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. నూతన నాయకత్వాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చిందని ,వాటిని ఏప్రిల్ నుంచి రూల్స్ రూపొందించి అమలు చేయడానికి సిద్ధమవుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్మించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదా నీ, అంబానీ, టాటా ,బిర్లా తదితర శతకోటీశ్వరులకు సంపద పెంచే చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా వారి అనుయాయులకు కట్టబెడుతుందని విమర్శించారు. మెజార్టీ మతం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందన్నారు. గడప లోపల కులం, మతం గడప బయట మనమందరం ఒక్కటని వివరించారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో తెలంగాణ లో బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు సెక్యులర్ శక్తులను ఐక్యం చేసేందుకు సీపీఐ(ఎం) కట్టుబడి ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఇచ్చిందని, కానీ బస్సుల సంఖ్య పెంచక చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో నేటికీ రైతు రుణమాఫీ 60 శాతం మాత్రమే అయిందని ,ఇంకా 40 శాతం రుణమాఫీ చేయలేదన్నారు. నేటికీ రైతు భరోసా అమలు కాలేదన్నారు. మహిళలకు రూ.2500 ఇవ్వలే దన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఆశ వర్కర్లకు, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అమలుకు నోచుకోలేదని, ఉద్యమాలు ఉధృతం చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. హమాలీలు, రవాణా రంగ కార్మికులకు అసంఘటిత కార్మికులకు సమగ్ర శాసనం చేయాలన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీని విస్తరించాలని డిమాండ్ చేశారు. 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల సవరణ సక్కగా లేదని, 11 వేలుతో బతకడం ఎలా అని వెంటనే కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి, ఎం. రాజు, ఏ. లక్ష్మి, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం .పరమేశ్వర చారి, సీపీఐ (ఎం) వనపర్తి పట్టణ కమిటీ సభ్యులు డీ. కురుమయ్య, జీ. బాలస్వామి, బీసన్న, గంధం గట్టయ్య జీ.మదన్ ,పట్టణ నాయకులు జీ. బాలరాజు, జీ రాబర్ట్, సాయిలీల, ఉమాదేవి, జీ. రాబర్ట్, డీ. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజ మార్పు కోసం కృషి చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్



నవ తెలంగాణ - పానగల్

యువతరం సమాజ మార్పు కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. మండలంలోని రేమొద్దుల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల ముగింపు బహిరంగ సభకు డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో 47 సంవత్సరాల నుంచి క్రీడలు నిర్వహించడం క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల నిర్వహణ పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రపంచ స్థాయిలో తీర్చి దిద్దడానికి పాలకులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. క్రీడా రంగానికి బడ్జెట్లో నిధులు తక్కువ కేటాయిస్తూ కీడా రంగాన్ని విస్మరిస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుందని , ఉద్యోగ భర్తీ కోసం, ఉపాధి కోసం, క్రీడారంగం అభివృద్ధి కోసం చేపట్టే భవిష్యత్తులో పోరాటాల్లో యువతీ యువకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , ఎండీ జబ్బార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణపయంగా వదిలిన భగత్ సింగ్, రాజగురు , సు కు దేవ్ చంద్రశేఖర్ ఆజాద్ , అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, పుచ్చలపల్లి సుందరయ్య ఇలాంటి మహనీయులు ఆలోచనలతో డీవైఎఫ్ఐ సంఘాన్ని ఏర్పాటు చేసి విద్యా ఉపాధి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రజాసంఘాల నాయకులు డీ. బాల్ రెడ్డి, వేణుగోపాల్ వేణు గోపాల్, లక్ష్మి కవిత గుంటి వెంకటయ్య , మల్లేష్ , ఎండీ ఖాజా , వెంకటయ్య, భగత్ , శేఖర్, నిరంజన్, ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, వెంకటేష్, బాల కృష్ణయ్య,తిరుపతి, రాములు, కండక్టర్ కృష్ణయ్య ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల కనీస పింఛన్ రూ. 5 వేలకు పెంచాలి

- ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ జయప్రదం చేయండి
- ఎన్ పీ ఆర్ డీ జిల్లా గౌరవ అధ్యక్షులు డీ.బాల్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే కనీస పింఛన్ రూ.5 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు డీ బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్ పీ ఆర్ డీ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ పీ ఆర్ డీ జిల్లా గౌరవ అధ్యక్షులు డీ బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పింఛన్ 5 వేలకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పింఛన్ పథకాన్ని వికలాంగుల అందరికీ వర్తింపజేయాలన్నారు. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పింఛన్ పొందడం వికలాంగుల హక్కుగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం పింఛన్ పొందడం వికలాంగుల హక్కుగా చట్టాన్ని చేయాలన్నారు. ప్రతి ఏటా 15 శాతం పింఛన్ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలన్నారు. అన్ని రకాల రైళ్లల్లో వికలాంగులు ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల రాయితీలను పొందేందుకు యు డి ఐ డి కార్డు ని గుర్తింపుగా పరిగణించాలన్నారు. బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలన్నారు. వికలాంగులకు ప్రత్యేక విద్యాపాలసీ చేయాలన్నారు. వికలాంగుల క్రీడలతో సమానంగా వికలాంగులకు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. ఇతర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 10న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని వికలాంగుల అందరూ జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పీ.ఆర్.డీ జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మి, జిల్లా నాయకురాలు భాగ్యమ్మ, బంగారయ్య, పాల్గొన్నారు.

వివేకానందుడి ఆశయాల సాధనకు పాటుపడాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని, స్వామి వివేకనందుడి ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని, యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని సూచించారు. ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని , ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని పేర్కొన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమనగుంటపల్లిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పామిరెడ్డి పల్లిలోనూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ డెలిగేట్, టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూది నారాయణ, నక్క రాములు, సుమిత్ర యాదగిరి భువనేశ్వరి శ్యామ్, చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ, జంపన్న భాష నాయక్ వినోద్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ బీ కృష్ణ వనపర్తి పట్టణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీపనగండ్ల : వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహి ంచారు ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు నెలవారి టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ , ఆయుష్ డాక్టర్స్ శ్వేత శ్రీ , భాగ్యశ్రీ, కరుణ శ్రీ ,తహంర సూపర్వైజర్స్ దయమని , సీహెచ్ఓ కలమ్మ , విజ య్ కుమారి,వైద్య సిబ్బంది, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ - వీపనగండ్ల



చిన్నంబాయి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన కోళ్ల గోవిందుకు మంజూరైన రూ.60 వేల సీఎం సాయి నిధి చెక్కును అమ్మాయి పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బాధిత లబ్ధిదారునికి అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కోసం కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, సీఎం రేవంత్ రెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

కేసు నమోదు..

నవతెలంగాణ- ఆత్మకూరు

అమర చింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన ఇద్దరు యువకుల మాట మాట పెరిగి ఘర్షణ లో ఇరువురు ఫిర్యాదులు చేసినట్లు అమరచింత ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు. హరిన్ ఫిర్యాదు దారుడు, తనపై అరవింద్, నరేష్, రవి దాడి చేసినట్లు ఫిర్యాదు చేసినట్లు అదేవిధంగా సింహాద్రి పై దాడి చేసినట్లు ఫిర్యాదుదారుడు , ఇతను హరిన్, హరీష్ పై ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరువురు ఫిర్యాదులు స్వీకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జైపాల్ రెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటెరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్ లో నెక్లెస్ రోడ్డు ఆయన సమాధి వద్ద మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. నిష్కలంక రాజకీయ జీవితాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ రాజకీయాలలో ఆయనది చిరస్మరణీయ స్థానం అని అన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని 14 వ వార్డు శంకర్ గంజ్ లో స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి బులియన్ మర్చంట్ అధ్యక్షులు అనిల్ కుమార్ సెక్రటరీ వేనా చారి కాలనీవాసుల సహకారంతో రూ. 3లక్షల 50 వేలతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు ఎస్పీ రావుల గిరిధర్ శంకర్ గంజ్‌లోని లక్ష్మీనరసింహస్వామి గుడిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులను గుర్తిం చడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు షాపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంలో అమర్చుకోవాలని సూచించారు. ఈ విధంగా ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానితులను గుర్తించవచ్చునని ఎలాం టి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకొని నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. వీటిని జీపీఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి, హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని, వీటి ద్వారా నేరాలను నియంత్రించ వచ్చని అన్నారు. అన్ని గ్రామాల మండల , పట్టణ ప్రజలు వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా అసా ంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని, రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వాటిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను పెద్దలను ఎస్పీ అభినందించి సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ వనపర్తి టౌన్ ఎస్సై హరి ప్రసాద్ కాలనీ నాయకులు పెద్దలు ప్రజలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బాల సదనాన్ని బాలల పరిరక్షణ కమిషన్ మెంబర్ సందర్శన

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో బాల సదనమును తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ మెంబర్ అపర్ణ గిరిధర్ రావు బాలసదనాన్ని సందర్శించారు. విద్యార్థినిలతో బాలసదనంలో అందిస్తున్న సేవలను మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు వనజ కుమారి ,విష్ణు ,విజయ్ కుమార్, ఆఫీస్ సూపర్నెంట్ అరుంధతి, డిసిపిఓ రాంబాబు, యాదమ్మ, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 17. 2025 | www.navatelangana.com

ఈదమ్మ మాంధాత ఉత్సవాలలో ఫుడ్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే..

నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని చెర్కుర్ గ్రామంలో శ్రీ ఈదమ్మ మందాత బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి , కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ , మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి లు గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదమ్మ మందాతలకు పట్టు వస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్‌లు పురుగుల నరసింహ, నిరంజన్, భాస్కర్ రావు ,మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి,శ్రీను, మైసయ్య, లాలయ్యా భాషా, అలీల్, నాగయ్య, ప్రసాద్ , పోలే అశోక్, జంగయ్య, కొండల్, సందీప్,రామచంద్రాయ్య,ప్రవీణ్,శేఖర్,గణేష్, దశరథ్, రవికుమార్, నరసింహ,యాదగిరి , సాయి తదితరులు పాల్గొన్నారు.

దుందుభి వాగులో మృత దేహం లభ్యం

-కుంటల బిక్షపతి గా గుర్తించిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మొలగర గ్రామానికి చెందిన కుంటల బిక్షపతి తన కుమారుడు ఈనెల గురువారం 9న సాయంత్రం నుంచి కనిపించడం లేదని తండ్రి కుంటల జంగయ్య మండల పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. గురువారం ఉదయం 8 గంటలకు మొలిగర గ్రామ శివారులోని పంది బండ దగ్గర దిండి వాగులు ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని మొలగర గ్రామస్తుల నుండి సమాచారం రాగా గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. అట్టి మృతదేహం కుంటాల బిక్షపతి గా కుటుంబ సభ్యులు గుర్తించారని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. మరణానికి గల కారణాలు తెలుసుకొనుటకు గానూ డాక్టర్ల పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించమని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక బృందాలు: తహసీల్దార్

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాల పైన నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక తాసిల్దార్ జె.కె మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంపిఓ, డి.టి ఎమ్మార్వై,విఆర్ఐ, ఏఈ లతోపాటు గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు తాసిల్దార్ జే.కే మోహన్ తెలిపారు. ఈ ప్రత్యేక అధికారులు 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాలలోని అనువైన భూములను ఉంచి, బీడు భూములను, నాలాలను, వెంచర్లను, రైస్ మిల్లులు, గోదాముల, గుట్టల ప్రాంతాలను సేకరణ నివేదిక తయారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు ఎంపీడీవో, ఎంపీఓ. తదితర అధికారులు కలిసి ఇండ్లు, రేషన్ కార్డుల వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రైతు భరోసా కు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి: తహసిల్దార్

ఊరుకొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు భరోసా మంజూరుకు గ్రామాల వారీగా సీతస్థాయిలో సర్వే నిర్వహించాలని తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో కృష్ణయ్యలు అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వదిక భవనంలో నిర్వహించిన రైతు భరోసా మంజూరు మరియు రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన పై అవగాహన కల్పించారు. అవగాహన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, వివో ఏ లకు పూర్తి సమాచారం ఇచ్చారు. జనవరి 20 వరకు రైతు భరోసా మంజూరుకు సర్వే నంబర్ల వారీగా సర్వే, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి పూర్తి మార్గ నిర్దేశకాలు వివరించారు. అనంతరం నర్సంపల్లి, ఇప్పపహాడ్ గ్రామాల్లో వ్యవసాయ భూముల సర్వే, రేషన్ కార్డుల సర్వే ను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని కుమారి దీప్తి, ఎంపీ ఓ లక్ష్మణ్, ఏపీఎం సంతోష్, ఏపీవో నర్సింహ, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలు..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన ఊరుకొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కాంగ్రెస్ మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం ద్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, డిఎస్ఆర్ యువసేన సభ్యులు ముందుగా గజమాలతో సత్కరించి.. ఊరేగింపుగా వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిఖిల్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు పూజాలపై మోస్తూ ఊరేగింపుగా జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన స్టేజి వద్దకు తీసుకెళ్లి కేక్ కటింగ్ చేసి స్వీట్లు తినిపించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఉన్న నమ్మకం.. అభిమానంతో తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, విలేకరులు, తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ రివర్స్ పోటీలు

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుమాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు దండు నరసింహ,మాజీ సర్పంచి ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకరు లు పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రావు, బేడ బుడగ జంగం హక్కుల, హక్కుల పోరాట సమితిమండల అధ్యక్షుడు గడ్డం సుభాష్, జిల్లా నాయకులు గడ్డం నరహరి, తాలూకా ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్, అదేవిధంగా దాదే చంద్రయ్య , కదిరేపాటి సలేశ్వరం,బెట్టరి జాను , ఆదిరాల లాలు,మాజీ ఎంపీటీసీ రాముడు ,బండి శీను,కొల్లే తిరుపతయలు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన మదన్మోహన్ విలేజ్ బుక్ కీపర్ గా మరియు పెయింటర్ గా పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే గత కొన్ని రోజుల క్రితం హఠాత్తుగా గుండెపోటు కు గురై మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న 1998,కి చెందిన 10వ తరగతి బ్యాచ్ మిత్రబృందం చలించి మదన్మోహన్ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు తన సొంత ఖర్చులతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ గౌరవ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని గెలుపొం దిన విజేతలకు బహుమతుల ప్రధాన చేశారు. కార్యక్రమంలో పెద్ద కార్పాముల సుదర్శన్ రెడ్డి, మడ్డి ఇమాన్ గౌడ్ పుట్ట రాముడు, నరేంద్ర చారి, హబీబ్, నిరంజన్, కాకం శ్రీరాములు, వడ్డే వెంకటస్వామి, లచ్చగౌడ్, పుట్ట రమేష్, లింగస్వామి, బొల్లే నరసింహ, జానకి రాములు, నక్క స్వామి మారేడు నారాయణ ఆజం అలాదిన్ పుట్ట చిన్నయ్య కాకం చిన్నయ్య బీరంచంద్రారెడ్డి ఎండి రఫీ డాక్టర్ నిరంజన్ షబ్బీర్ మనమోని శేఖర్ చాకుల శ్రీను జనంపల్లి భద్రయ బింగి పర్వతాలు, బింగి మల్లయ్య, డ్రైవర్ నరసింహ బడే పాషామరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండల పాస్టర్ ఫెలోషిప్

మండల అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం.

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలో పాస్టర్స్ మండల ఫెలోషిప్ మండల అధ్యక్షులు మిఖాయేలు. మండల ప్రధాన కార్యదర్శి. కే విజయభాస్కర్ లను గురువారం మండల క్రైస్తవ సోదరులు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మండల ఫెలోషిప్లో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు వస్తే సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుద్ధులుగా జీవించి ఇతరులకు మాదిరికరంగా జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నతానియల్, విశ్వాసులు మంగి కృపయ్య, నాగేష్, సుదర్శన్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ- కోడేరు



మండల కేంద్రానికి చెందిన మదన్మోహన్ కొన్ని రోజుల క్రితం గుండెపోటు కు గురై మృతి చెందాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అండ్ పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడికి చిన్నపిల్లలు ఉండడంతో పిల్లల చదువులకు తోడ్పాటు అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉన్నారు

ప్రభుత్వ ఉద్యోగులందరికీ బదిలీలు సాధారణం

- నూతన అదనపు కలెక్టర్ స్వాగతం బదిలిపై వెళ్ళిన అదనపు కలెక్టర్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం,
- బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ కే సీతారామారావుకు ఘనంగా సన్మానం



నవ తెలంగాణ -మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఈ విషయంలో వారు ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్ళినా తమకంటూ ఒక గుర్తింపును, మంచి పేరు సంపాదించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా (రెవిన్యూ) అదనపు కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కే సీతారామారావు జిల్లాకు విశిష్ట సేవలు అందించారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అదనపు కలెక్టర్‌గా కే సీతారామారావు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, జిల్లాలో ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో జిల్లా అధికార యంత్రాంగంతో మమేకమై పని చేశారని అన్నారు. జిల్లా అభివృద్ధి, రెవిన్యూ అంశాలు ధరణి వంటి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన సేవలపై కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అహర్నిశలు విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా కే సీతారామారావు మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించినందుకు సంతోషంగా ఉందని, విధి నిర్వహణలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో తాను పని చేసిన సమయంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎంతో సహకరించారని వారి సహకారం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ధరణి, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో, అనేక విషయాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పనులను పూర్తి చేసి ఏమాత్రం పెండింగ్ లేకుండా చేయడంలో వారి పాత్ర ఎంతో ఉందని తెలిపారు. అలాగే జిల్లా స్థాయి అధికారులతో పాటు కింది స్థాయి అధికారులు, సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని సమావేశంలో వివరించారు. ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దేవసహాయం,అమరేందర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అరుణా రెడ్డి,యాదగిరి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ,జిల్లా అధికారులు రమేష్,రామ్లాల్, ఖాజా అలీ అఫ్సర్, ఫిరంగి,రజినీ,నరేందర్ రెడ్డి, రామ్మోహన్‌రావు ,సీతారాం నాయక్,శ్రీనివాసులు, స్వరాజ్య లక్ష్మి ఆర్డీవో లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ కే సీతారామారావు కు శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ బిజినేపల్లి

ప్రభుత్వసంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇతర పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్రపరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబి తాను రూపొందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం ఉదయం బిజినపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏవోలు, అన్ని గ్రామాల కార్యదర్శులతో ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పథకాల అమలు ద్వారా బిజినపల్లి మండలంలోని అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథ కాల ఫలాలు అందేలా మండల, గ్రామస్థాయి అధికారులు కృషి చేయాలని తెలి పారు. ప్రభుత్వం ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేష న్‌కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నేటి నుంచి 20వతేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనజరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈనెల23, 24తేదీల్లో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలని, పట్టణాల లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు. రేషన్ కార్డులకోసం పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డు ల కోసం అర్హతగలవారి జాబితాను రూపొందించా లన్నారు. వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు సర్వే ప్రక్రియ కానీ వారు ఎవరైనా ఉంటే మిగితా వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారిజాబితా రూపొందిం చి మరోసారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలన్నారు. గ్రామస్థాయి కమిటీలోని సభ్యులు ప్రభుత్వ నియమావలని అనుసరించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని కార్యదర్శులను మండల స్థాయి కమిటీ సభ్యులను కలెక్టర్ ఆదేశించారు.

మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో, తాహసీల్దారు

తప్పనిసరిగా ప్రతిరోజు గ్రామాలను సందర్శించి అర్హుల జాబితా క్షేత్రస్థాయి పరిశీలన పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బిజినపల్లి మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్ జనంపల్లి శ్రీరాములు ఎంపీడీవో జి కథలప్ప ఎం పి ఓ నరసింహులు వ్యవసాయ అధికారి నీతి రెడ్డి తదితరులు ఉన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మండలంలోని తర్నికల్ గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం పరామర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను సందర్శించారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

-మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని రాస్తారోకో

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణంలోని మహబూబ్ నగర్ చౌవరస్త లో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం రాస్తారోకో చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రధాన రహదారులపై బైటాయించారు. రాస్తారోకో సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ నాగార్జునతో పాటు వివిధ మండలాల సిఐలు ఎస్ఐలు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తితో మాట్లాడి మృతుల కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సాయంత్రం ఐదు గంటల తర్వాత మృతుల మన కుటుంబ సభ్యులు రాస్తారోకో విరమించారు.



గువ్వల బాల్ రాజ్ చిల్లర చిలిపి చేష్టలు మానుకో..

ఛత్రు నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ .

అచ్చంపేట : మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిల్లర చిలిపి చేష్టలు మాను కోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ శత్రు నాయక్ అన్నారు. గురువారం అచ్చంపేటలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. భ్రమ రాంబ దేవాలయం లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి దంపతులు పూజా కార్యక్రమం ఉన్నారు. ఆ సమయంలో,కావాలనే ఉద్దేశపూర్వకంగా రగడ చేయాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దేవాలయంలోకి దూసుకొచ్చి రాద్ధాంతం సృష్టిం చారని ,గమనించిన పోలీసులు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా చూశారని అన్నారు. అక్కడ ఎలాంటి ఘర్షణ జరగలేదని కావాలనే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాద్ధాంతం చేస్తున్నారని ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు గువ్వల బాలరాజుకు కొత్తేమీ కాదని ఆరోపించారు. గత 15 సంవత్సరాల లో అనేక సంఘటనలు కు అతనే కారణమని ,గుడుల వద్ద బడుల వద్ద రాజకీయం చేసే వ్యక్తి గువ్వల బాలరాజు అని మాజీ సర్పంచ్ పీ చత్రు నాయక్ అన్నారు, మాజీ ఎమ్మెల్యే అనేక సార్లు ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు చేశారని ప్రజల్లో తన ఉనికి కోల్పోయి మతిస్థిమితం కోల్పోయి ఇలాంటివి చేస్తుంటారని ఆరోపించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గువ్వల బాలరాజు గుడుల దగ్గర కుల రాజకీయాలు చేయెుద్దని అన్నారు, గోపాల్ రెడ్డి పై మాజి ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ నిరాదరణ ఆరోపణలు మానుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంద మల్లికార్జున్, నాయిని జైపాల్ , జబ్బు వెంకట్ యాదవ్, చింతల రాజ్ గోపాల్, కృష్ణ నాయక్,దేవేందర్, శివ,శక్రూ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు..



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలో మరికల్ గ్రామంలో పగడాల కిష్టయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. మాజీ ఎంపీపీ ప్రధాన అనుచరుడు మడ్డి ఇమాన్ గౌడ్ వెంటనే స్పందించి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి పుట్ట రాములు, అభిబ్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు రమేష్ నక్క స్వామి, కాకం శ్రీరాములు, కాకం లింగస్వామి, కాకం చిన్నయ్య, పుట్ట చంద్రయ్య, ఎండి ఆజం, బొల్లె నరసింహ, శ వకుల శ్రీను, మారేడు నారాయణ, పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి కి ఘన నివాళి..

నవతెలంగాణ -వెల్దండ

ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత మాజీ ఎంపీ సుదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని కొట్ర ఎక్స్ రోడ్ లో గురు వారం ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జైపాల్ రెడ్డి విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్ తదితర నాయ కులు పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాస్తున్న నవతెలంగాణ







ఉప్పునుంతల : నిజాలను నిర్భయంగా, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ, ప్రభుత్వందృష్టికి తీసుకుపోతున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ జిల్లెల జగత్ రెడ్డి అన్నారు. ఉప్పునుంతల మండలం వెల్టూరు స్టేజి సమీపంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లోనవతెలంగాణ 2025 క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ లక్ష్మణ్, యువత,పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నవతెలంగాణ క్యాలెండర్ కొల్లాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మేకల రమ్య నాగరాజు గురువారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రమ్య కార్యక్రమంలో కౌన్సిలర్ బాలస్వామి పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: సమ సమాజ స్థాపన కోసం పాత్రికేయులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ విశిష్ట అతిథులుగా హాజరైన కొల్లాపూర్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీషకిరణ్ యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ లు జూపల్లి రఘుపతిరావు ,పసుపుల నరసింహ అన్నారు.కొల్లాపూర్‌మండల కేంద్రంలో గల "కె.ఎల్.ఐ"గెస్ట్ హౌస్ లో "నవతెలంగాణ విలేకరి" కిల్లా పురం సురేందర్ ఆధ్వర్యంలో వారు నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఖాదర్ బాషా, ఎండి ఇక్బాల్,బింగి మహేష్ యాదవ్, బేవిని పురు షోత్తం, మాజీ సర్పంచ్ శారద లోకేష్ , క్రిస్టియన్ మైనారిటీ కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు కె రాజ్ కుమార్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శంకర్ నాయక్ , సహాయ కార్యదర్శి ముద్రకొల్ల శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి ఎండి మహ మూద్ , ఎఫ్.ఎస్.డి స్వచ్ఛంద సంస్థ నాగర్ కర్నూల్ జిల్లా కోఆర్డినేటర్ మహేష్, నాయకులు బోరెల్లి శివకుమార్,వెంకటేష్,ఎండివలి,శ్రీనివాసులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేపీఎల్ విజేత జైశ్రీరామ్ యూత్..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన కొట్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో జైశ్రీరామ్ యూత్ మొదటి బహుమతి సాధించింది. గత మూడు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జై శ్రీరామ్ యూత్ కు స్పాన్సర్ జూలూరి బాలస్వామి రూ. 8 వేల నగదు తో పాటు షీల్డ్ ను అందజేశారు. ద్వితీయ బహుమతి వీ కింగ్స్ జట్టుకు రూ. 5 వేల తో పాటు షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు , దశరథం యాదవ్, బలరాం యాదవ్, వెంకటనారాయణ , సక్రు నాయక్ , జంగయ్య ,పరమేష్ మాదిగ , అర్జున్, నిర్వాహకులు చందు, శివ, రవి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ కొల్లాపూర్

రైతు భరోసా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం అధికారులు తహసీల్దార్ విష్ణు రావు, అగ్రికల్చర్ ఆఫీసర్ పంట సర్వేలు చేపట్టారు.అందులో భాగంగా సోమశిల నరసింహాపురం చుక్కయ్య పెళ్లి అంకిరావుపల్లి గ్రామంలో వ్యవసాయానికి గుట్టలున్నట్లు పంటలకు వీలుకాని భూములను పరిశీలించారు. వెంచర్లకు వివిధ రకాల కు ఉపయోగించే భూములను టీములుగా వెళ్లి సర్వేలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ గోవింద్ రెడ్డి ఎమ్మార్వై జానయ్య అగ్రికల్చర్ ఏఈఓ లు పాల్గొన్నారు.

వ్యవసాయ ఆమోదయోగ్యమైన భూమికి రైతు భరోసా..

నవతెలంగాణ వెల్దండ

వ్యవసాయ ఆమోదయోగ్యమైన భూమికి తప్పనిసరిగా రైతు భరోసా పథకం ప్రభుత్వం అందిస్తుందని వెల్దండ తాసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. గురువారం వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులతోపాటు వ్యవసాయానికి ఆమోదయోగ్యమైన భూముల ను వ్యవసాయకారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఇండ్లు, కాలనీరుగా మారిన వ్యవసాయ పొలాలను, రియల్ ఎస్టేట్ లేఔట్లు, రోడ్లు, భవనములు, గోదాములు, మైనింగ్ వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వ సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు ,రప్పలు, కొండలు, సాగుకు అనుకూలంగా లేని భూముల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్, ఏఈఓ గణేష్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కోడేరు.

మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు. 2001-2002 బ్యాచ్ లో చదివిన విద్యార్థి వేముల మల్లేష్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఇట్టి పైసలు మల్లేష్ కూతురు లక్ష్మి పూలే కు ఫిక్స్ డిపోసిట్ కింద సుకన్య సమృద్ధి యోజన బాండ్ ను పూర్వ విద్యార్థులు మృతుడి భార్య కూతురికి అందచేశారు. ఈ కార్యక్రమం జయ లక్ష్మి ,తుమ్మల బాలపీరు, సొప్పరి రామకృష్ణ, రాముడు, బి నాగశేషి, యం.ఆంజనేయులు, దండుగుల స్వామి, వట్టెల స్వామి, నిరంజన్. బి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం జరగబోయే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ సూచించారు.ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రవేశ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకుల శిక్షణా కార్యక్రమం గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అదనపు కమిషనర్ రాజశేఖర్ రావు హాజరయ్యారు .ప్రవేశ పరీక్ష ఇన్ చార్జి వి భాస్కరాచారి స్వాగతోపన్యాసం ఇస్తూ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పలు వివరాలను తెలియజేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో శనివారం ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్రావు,వైస్ ప్రిన్సిపాల్ జి జానకి రాములు మాట్లాడుతూ ప్రతి ఏటా నవోదయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు.

ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఉడుముల గిద్ద గ్రామంలో గత 22 సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రీడలు నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్ అన్నారు. పెద్ద ఎత్తున యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రఘుపాల్ మాట్లాడుతూ క్రీడలు మనిషి శారీరక ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఉపయోగ పడడంతో పాటు విద్యార్థుల క్లిష్టమైన సమస్యలను కూడా తెలివిగా పరిష్కరించుకునే నైపుణ్యం అలవడుతుందన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండేలా దోహదపడతాయని ఎస్ఎఫ్ఐ -డీవైఎఫ్ఐ సంఘాలు సుదీర్ఘ కాలం క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని, చదువు పోరాడు నినాదంతో పాటు క్రీడలు ముఖ్యమేనని భావించి నిర్వహించడం గొప్ప విషయం అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, డీవైఎఫ్ఐ నాయకులు హన్మంతు, భీంశప్ప, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ప్రకాష్ , ఎస్ఎఫ్ఐ భీంషన్, చిన్న గోపాల్, పీడీఎస్‌యూ నాయకులు రామకృష్ణ, మొగుల్మడక మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధిగా హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు..ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు జిల్లా కేంద్రం లోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేని 23 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడ పడం వల్ల చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమా దాల నివారణే ధ్యేయంగా హెల్మెట్ వినియోగించని ద్విచక్ర వాహనాదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్సీ డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని, లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలు,విద్యార్థులను ఎక్కించుకోరాదని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

'ప్రజాపాలన' దరఖాస్తులను పరిశీలించాలి

- ఎంపీడీఓ చెన్నయ్య



నవతెలంగాణ - గట్టు

ప్రజా పాలనలో గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వాటిని మాత్రమే పరిశీలించాలని ఎంపీడీవో చెన్నయ్య అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇండ్లు , రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 18, 19వ తేదీలలో గ్రామాలకు వెళ్లి పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండా లని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పన్నెండు వేల రూపా యలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, దీని ప్రకారంగా ఎవరికి కూడా పొలం ఉండకూడదు ఉపాధి హామీలో నెలకు కనీసం 20 రోజులు పని చేసి ఉంటేనే ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ ఉండా లని, అలా ఉంటేనే ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు వర్తిస్తుందని సూచించారు. కనుక గ్రామాలకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కూడా క్షుణ్ణంగా తెలుసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గిరకపోటీలు ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని అరగిద్ద గ్రామంలో శివ వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఎడ్లబండ్ల గిరక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా పచ్చర్ల శ్రీధర్ గౌడ్ పాల్గొని పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గజమాల, శాలువాతో ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా ఎడ్ల బండ్లగిరక పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవ త్సరం కూడా శివ వీరాంజనేయ ఆంజనేయ స్వామీ జాతర నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో పీ. మధుసూదన్ రెడ్డి, యువ నాయకులు గోవర్ధన్ గౌడ్, రఘు ,రాజు గౌడ్, గట్టు మోహన్ గౌడ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, గాజుల సంతోష్ , రాజప్ప, పుగ్యాల తి మ్మప్ప , నవీన్ చారి ఆరగిద్ద , పీ. పురుషోత్తం రెడ్డి , పీ. వెంకట్ రెడ్డి , రాజారెడ్డి, రఘు గౌడు , నరసింహులుగౌడ్ , మూలగేరి బడేన్న , మూలగేరి తిప్పన్న , దస్ నెంబర్ హనుమంతు , జీ. వీరేష్ కుమార్ , రవి, చారి , రంగస్వామి , ఆశన్న , గళ్ళ దుబ్బన్న, బుడ్డన్నా , గుడుసాబ్, కురువ కిష్టన్న , ఆశన్నగాళ్ళ గోవిందు, షేక్ నరసింహులు , కోళ్ల తిమ్మప్ప , భీమరాజు , అబ్రహం, తిమ్మప్ప, గ్రామ పెద్దలు, గ్రామ రైతులు , యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై ఏవోలకు అవగాహన

నవ తెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత రాణి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు గ్రామాల్లో పనిచేస్తున్న ఏఈఓలకు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లా డుతూ రైతు భరోసా విధివిధానాలపై గుట్టలున్న పొలాలకు, ప్లాట్లు వేసిన పొలాలకు వాటిపైన అధికారులు గుర్తించాలని సూచించారు. ఎలాంటి పొర పాట్లు రాకుండా చూడాలని అన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా లేనటు వంటి కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు తదితర వాటికి రైతు భరోసా నుంచి తీసివేయాలని ఆర్ఐ ఏఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి హనుమంత్‌రెడ్డి, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు ఇటిక్యాల మండలం లోని నందుషేక్ పల్లె, ఇటిక్యాల, కోదండపురం గ్రామ పంచాయతీలో గురువారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన నాపెడ్ కంపోస్టు పెట్టు -18 వేలతో, పశువుల షెడ్ రూ. 86000 వేలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ - రూ.25 వేల వ్యయంతో నిర్మించిన పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ మాసం నుంచి మార్చ్ మాసంతం వరకు ఐదు నెలల యాక్షన్ ప్లాన్ క్రింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల జాబ్ కార్డ్ హెూల్డర్లు, ఐదు ఎకరాల కన్నా తక్కువగా ఉండి పశువులున్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివ జ్యోతి, పిఏ లు లావణ్య హసన్, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ ఏలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లలో..

భూ నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భూ నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పథకాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జీ, జిల్లా మంత్రులు , ఉమ్మడి ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భూ నిర్వాసితులకు అవకాశం కల్పించాలన్నారు. తమ ప్రాంతంలో ప్రాజెక్టులో భూ నిర్వాసితులు చాలామంది ఇండ్లు, భూములు కోల్పోయి ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఇన్‌చార్జీ మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగు తుందని, ఈ పథకాలను గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకు వెళ్లాలని, ఇందులో కీలకమైన పాత్రగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలో తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను జనవరి 26న ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రైతులకు రైతు భరోసా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం గ్రామసభలను ఏర్పాటు చేసి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించే విధంగా కృషి చేయాలన్నారు. కొన్ని గ్రామాలలో చిన్నచిన్న ఇబ్బందులు ఉన్న వాటిని వెంటనే అధికారులు పరిష్కరించి



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సంక్షేమ పథకాలలో అవకాశం కలిపించి ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు భగీరథ వంశీ, అధికారులు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హన్మేష్

నవతెలంగాణ - నారాయణపేట

కోటకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జనవరి 16,17,18 తేదీలలో మూడు రోజులపాటు జరిగే ధర్నా కార్యక్రమాన్ని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్ హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంబడే కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి , కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డిలు ఎన్నికల సమయంలో నారాయణపేటలో జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదని అన్నారు. కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. గత ఐదారు సంవత్సరాల నుంచి కోటకొండ గ్రామం మండలం ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు అన్ని రాజకీయ పార్టీలు కలిసి కోటకొండ గ్రామంలో 155 రోజులు నిరాహార దీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. అంతలోపే ఎన్నికలు వచ్చాయని ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి నిర్లక్ష్య ం కారణంగా కోటకొండ మండల కేంద్రంగా ఏర్పాటు కాలేదని అన్నారు. ఇకనైనా ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి కోటకొండను మండల కేంద్రంగా ప్రకటింపజేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో



కోటకొండ గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గెలిచిన తర్వాత మండలాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. కొన్నింటిని మాత్రం ఏర్పాటు చేసుకొని మిగతా మండలాల సంగతి గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే రకమైన వైఖరితో కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదని వాపోయారు. దాంతో కోటకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండలం ఏర్పాటు చేస్తామన్న హామీతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించారన్నారు. గెలిచిన తర్వాత మండలం వస్తుందో రాదో అయోమయ పరిస్థితిలో ఉందన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివ కుమార్ రెడ్డి లు స్పందించి కోటకొండ, గార్లపాడు, కాన్ కుర్తిలను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమనికి పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దీనికి ప్రజలు, యువకులు మండలాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ భాగస్వాములై జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ తరఫున కోరుతున్నామనారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాకు తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము, డివిజన్ కార్యదర్శి కె.కాశీ నాథ్, జిల్లా నాయకులు యాదగిరి, జయలక్ష్మి కే. సునీత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, వెంకట్ రాములు, హాజీ మల్లన్, హనుమంతు, ఇస్మాయిల్ ,రైతు సంఘం నాయకులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, నారాయణ, ఎదురింటి రాములు, సుభాష్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బీ. నరసింహులు , ఎదురింటి నరసింహులు, పీ ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, సరళ , అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ , జిల్లా కార్యదర్శి అంజి, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, జిల్లా సహాయ కార్యదర్శి సలీం, మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కేంచే నారాయణ, మండల నాయకులు కోస్గి భీమేష్, అబ్దుల్, చుక్క కేశవులు, నయుం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి, గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు

నవతెలంగాణ - అలంపూర్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీ(ఐ)ఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు కోరారు. గురు వారం అలం పూరు పట్టణ కేంద్రంలో సీపీ(ఐ)ఎం రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని కోరుతూ ప్రజల నుంచి రూ. 7680ల విరాళాలు సేకరి ంచారు. ఈ సందర్భంగా సీపీ(ఐ)ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీపీ(ఐ)ఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు సంగారెడ్డి లో ఈ నెల 25 నుంచి 28 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 25న లక్షలాది మందితో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, జిల్లాలోని కార్మిక, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీ(ఐ)ఎం పోలీట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు వస్తున్నారని తెలిపారు. మహా సభలలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు సంపూర్ణంగా అమలు చేయాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా మత తత్వ విధానాలు పెంచి పోషించి, మత రాజకీయాలు చేస్తుం దని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం అల్లంపూర్ టౌన్ కార్యదర్శి కె వెంకట స్వామి, మండల కమిటీ సభ్యులు బీ నరసింహ, నాయకులు నాగ రాజు, అయ్యప్ప, చిన్న రాయుడు, గంగన్న పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై సమీక్షా

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎం లకు రివ్వు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎం హెచ్ వో డాక్టర్ కే. సౌభాగ్యలక్ష్మీ హాజరై అసంక్రమిత వ్యాధులపై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికి బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి బీ.పీ, షుగర్ తో భాదపడే వారికి మందులు అందించాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందని సూచించారు. క్రమం తప్పకుండ ఫాలో ఆఫ్ చేయాల్సిన భాద్యత ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మందులు వాడుతున్న రోగులను గుర్తించి ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేసి మందులు అందించాలని సూచించారు. డ్రగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని వివరించారు. వీరి వివరాలు ఎన్సిడి ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసి జిల్లా పర్ఫార్మెన్స్‌ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.బిక్షపతి, డీపీఓ, శ్రీనివాసులు, డీఈఎంఓ, వసంత, డీసీఎం, స్నేహ, డీడీఎం, వివిధ పీహెచ్‌సీల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని చిన్నపొర్ల మౌలాలీ వేడు కలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మౌలాలీ దర్గాకు భక్తులు పెద్దసంఖ్యలో చేరుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా లో ఆయన ప్రత్యేకంగా పాతియా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన ం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ హుస్సేన్ హుస్సేనీ ఖాద్రీ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , మండల, స్థానిక నాయకులు , కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తులపై సర్వే..

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డులకు గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో వచ్చిన లిస్ట్ ప్రకారం.. గురువారం మండల వ్యాప్తంగా గ్రామాలలో అధి కారులు సిబ్బంది సర్వే నిర్వహించారు. మండలం వ్యాప్తంగా దాదాపు 1251 మంది గతంలో రేషన్ కార్డు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం.. అధికారుల సమాచారాన్ని సేకరిస్తున్నట్లు ఎంపీడీవో ధనంజయ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో గతంలో ఆన్ లైన్ లో 205 రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ వెళ్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు'

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని దోర్నాల, ధరూర్, సోంపురం, మన్నపురం, పారుచర్ల గ్రామా లలో పదవ తరగతిలో డ్రాపౌట్ పిల్లలకు చదువు విలువలపై ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా అధికారులు వివరించారు. గ్రామాలలో పిల్లలకు, తల్లితండ్రులకు కౌన్సె లింగ్ నిర్వహించారు. అలాగే మెకానిక్ షాప్‌లో, కిరాణం షాప్ ,వివిధ పనుల లో పిల్లల్ని పెట్టుకుంటే వాటిపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ఎస్ ఐ విజయ్, బాలల సంరక్షణ అధికా రులు పద్మ, నవీన్ కుమార్ , లేబర్ డిపార్ట్మెంట్ మొ హిన్ పాషా, కానిస్టేబుల్స్ రాజు, నరేష్, మంజుల, ధనలక్ష్మి, సీఆర్పీలు నర్సింలు బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు రైతు భరోసా : తహసీల్దార్

నవతెలంగాణ - మరికల్

రాష్ట్ర ప్రభుత్వం సాగు భూములకు రైతు భరోసా అందిస్తుందని తహసీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేయడానికి మరికల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో నిర్వహి ంచిన కార్యక్రమాన్ని తహసీల్దార్ పరిశీ లించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ సాగు చేసిన భూములకు రైతు భరోసా, ఇల్లు లేక ఖాళీ స్థలం ఉన్న నిజమేనా లబ్దిదారులకే ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వచ్చే విధంగా రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, వచ్చే విధంగా ప్రతి అధికారి నిజమైన లబ్దిదారులకు ఎంపిక చేసే విధంగా తమ విధులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగేఇటుక బట్టీలు, వెంచర్ల, అగ్రికల్చర్ భూములు, నాన్ అగ్రికల్చర్, భూములను తహసీల్దార్ పరిశీలించారు. తహసీల్దార్ వెంబడి అగ్రికల్చర్ ఏవో రహమాన్, ఏఈఓ పరశు రాం, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సర్వేర్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ చరణ్ తేజ, మురళి, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



నిబంధనల ప్రకారం సర్వే చేపట్టాలి..

నవ తెలంగాణ - ఊట్కూర్

తప్పులు లేకుండా నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తహసీల్దార్ చింతా రవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. మండలంలోని బిజ్వార్ , అమీన్‌పూర్ , సామనుర్ , పగడిమరి తదితర గ్రామాలలో గురువారం రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఇంటింటికి వెళ్లి అధికారులు సర్వే నుంచి చేపట్టారు. సర్వేలో భాగంగా మండలంలోని బిజ్వార్ గ్రామంలో తహసీల్దార్ చింత రవి, మండల వ్యవసాయ శాఖ ఈఓ గణేష్ రెడ్డి సర్వేలో పాల్గొని రైతుల నుంచి సర్వేలో ఉన్న అంశాలను అడిగి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా సర్వేలో ఉన్న అంశాలను అడిగి నమోదు చేసుకోవాలని సర్వే చేస్తున్న వారికి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏఈఓ అరవింద్ పాల్గొన్నారు.



దరఖాస్తుల పరిశీలన ..

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారు గతంలో ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు జాబితాలో వచ్చిన లిస్ట్ ప్రకారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో అధికారులు, సిబ్బంది గురువారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా దాదాపు 1251 మంది గతంలో రేషన్ కార్డు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు వెరిఫికేషన్ చేసి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు ఎంపీడీవో ధనంజయగౌడ్ తెలిపారు. మండలకేంద్రంలో గతంలో ఆన్‌లైన్‌లో 205 రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ వెళ్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. మండల కేంద్రంలో రేషన్ కార్డ్ కోసం గతంలో ఆన్ లైన్ లో దరఖాస్తు వారి ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేస్తున్న వాటిని పరిశీలించారు. మండలంలో దాదాపు 30 శాతం వరకు వెరిఫికేషన్ చేయటం జరిగిందన్నారు. అనంతరం గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి జాబి తాలో నమోదు చేసుకుని జాబితాను పై అధికారులకు పంపించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

